క్లుప్తంగా

ఆర్థిక సాయం



ఉదయగిరి: రోడ్డు ప్రమాదంలో గాయపడిన గండిపాళేనికి చెందిన గుడిపాటి బన్నీకి వైద్య ఖర్చుల నిమిత్తం జీ ఎంకే చారిటబుల్ ట్రస్ట్ అధినేత గుంటుపల్లి మాలకొండయ్య రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. గురువారం ట్రస్ట్ ప్రతినిధులు ప్రమాద బాధితుడికి నగదు అందజేశారు. స్థానికులు బీ వెంకటేశ్వర్లు, షేక్ జానీ, దేవదానం, తదితరులు పాల్గొన్నారు.

రైతుల నిరసన ప్రదర్శన



ఆత్మకూరు: కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలను నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో పట్టణంలో రైతులు గురువారం ప్రదర్శన నిర్వహించారు. తొలుత సీపీఎం, సీపీఐ, టీడీపీ, రైతు కూలీ సంఘం నాయకులు ఆర్టీసీ డిపో నుంచి మున్సిపల్ బస్టాండ్ వరకు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించేందుకు యత్నించగా పోలీసులు అనుమతి లేదని అడ్డుకున్నారు. దీంతో నాయకులు, పోలీసుల నడుమ కొద్దిసేపు వాదోపవాదాలు జరిగాయి. అనంతరం ట్రాక్టర్లు లేకుండా నిరసన ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో కొనసాగించారు. సీపీఎం, టీడీపీ నాయకులు డేవిడ్ రాజు, లక్ష్మీపతి, ఏ నాగయ్య, శేషాద్రి, చంద్రారెడ్డి, పెంచలరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉదయగిరి: పంటలకు మద్దతు ధర అమలుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని రైతుసంఘం నాయకుడు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సీపీఎం కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ఎడ్ల బండిపై నిరసన ప్రదర్శన నిర్వహించారు. రైతుసంఘం, సీఐటీయూ నాయకులు వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, నాయబ్, నాగూర్‌సాహెబ్ పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు



ఆత్మకూరురూరల్: రామస్వామిపల్లెలో సోమశిల ఉత్తర కాలువ సమీపంలో రక్షణ కంచె లేకుండా తక్కువ ఎత్తులో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తగిలి బుధవారం ఆవు మృతి చెందిన విషయం తెలిసిందే. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతో ఆవు మృతి చెందడంపై 'సాక్షి'లో 'విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి' శీర్షికన గురువారం కథనం ప్రచురితమవడంతో విద్యుత్‌శాఖ అధికారులు స్పందించారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎత్తులో ఏర్పాటు చేసి నష్టనివారణ చర్యలు చేపట్టారు. కాగా మరో నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు సైతం తమ గ్రామంలో తక్కువ ఎత్తులో ఉన్నాయని, ప్రమాదాలు జరగక ముందే వాటిని ఎక్కువ ఎత్తులో ఏర్పాటు చేయాలని రామస్వామిపల్లె ప్రజలు కోరుతున్నారు.

ఉత్తమ రైతుగా కాంతారెడ్డి



మర్రిపాడు: కంపసముద్రం గ్రామానికి చెందిన గోపవరం కాంతారెడ్డి జిల్లా ఉత్తమ రైతుగా ఎంపికయ్యారు. జిల్లాలోనే ఆదర్శవంతంగా సజ్జలు, జొన్నలు పండించడంతో నెల్లూరులో గురువారం జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చక్రధర్‌బాబు అవార్డును అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కాంతారావుకు ఏఓ రామ్మోహన్, సిబ్బంది, పలువురు రైతులు అభినందనలు తెలిపారు.

సరస్వతీదేవి గ్రామోత్సవం



ఆత్మకూరు: మాఘమాసం శ్రీపంచమిని పురస్కరించుకుని సరస్వతిదేవికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. పంటవీధి రామాలయంలో అర్చకులు నాగరాజశర్మ సరస్వతి శిశుమందిర్ విద్యార్థులతో కలిసి హోమం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. కాశీనాయన ఆశ్రమంలో జ్ఞానసరస్వతికి విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించారు. మెయిన్ బజారులోని కాశీనాయన ఆశ్రమ పాఠశాల నుంచి బొగ్గేరు సమీపంలోని ఆశ్రమం వరకు సరస్వతిదేవి గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేసి పలకలు, పెన్నులు, పుస్తకాలు అందజేశారు.

మద్యం బాటిళ్ల పట్టివేత

సోమశిల: మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ఓ వ్యక్తిని గురువారం అరెస్ట్ చేసినట్లు సోమశిల ఎస్సై భోజ్యానాయక్ తెలిపారు. ఉప్పలపాడు వద్ద హైవేపై బుధవారం రాత్రి తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ముస్తాపురానికి చెందిన తిరుపతి మస్తానయ్య వద్ద 95 మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయని చెప్పారు. మద్యంతో పాటు మోటార్‌బైక్‌ను స్వాధీనం చేసుకుని నిందితుడ్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

కొండాపురం: సాయిపేటలో మద్యం అక్రమంగా విక్రయిస్తున్నారనే సమాచారంతో కలిగిరి సెబ్ అధికారులు బుధవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మద్యం అక్రమంగా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 39 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ అశోక్‌కుమార్ తెలిపారు.



ఆత్మకూరులో జాతీయజెండాకు వందనం చేస్తున్న ఆర్డీఓ సాధు కరుణకుమారి



కావలి: ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఆర్డీఓ వీకే శీనానాయక్



కావలి: ఎమ్మెల్యే కార్యాలయంలో..



మర్రిపాడు తహసీల్దార్ కార్యాలయంలో..



కావలి: కావలి డీఎస్పీ కార్యాలయంలో..



కావలి: ఆర్టీసీ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డీఎం

మువ్వన్నెల రెపరెపలు

ఆత్మకూరు: మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ సాధు కరుణకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ సందేశాన్ని అందజేశారు. ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, తహసీల్దార్ లక్ష్మీనరసింహం, ఎస్సై ఎం శివశంకర్‌రావు పాల్గొన్నారు. ఇరిగేషన్ కార్యాలయంలో ఈఈ ఆర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు డీఎస్పీ ఎన్ కోటారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎం రమేష్ బాబు, చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ జెండా వందనం సమర్పించారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, నాయకులు సీహెచ్ ఆదిశేషయ్య, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, జీ వెంకటరమణమ్మ జాతీయ జెండా ఎగురవేశారు.

సోమశిల: అనంతసాగరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అన్నదాత వెంకటరమణారావు, మండల పరిషత్‌లో ఎంపీడీఓ మధుసూదన్, ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ జెండాకువందనం సమర్పించారు.

చేజర్ల: మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శివకృష్ణయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ విజయలలిత, ఎంపీపీ బాలిరెడ్డి రమాదేవి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మరిడినాయుడు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ కళాధర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

ఆత్మకూరు(అనుమసముద్రంపేట): ఏఎస్‌పేట రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సుభద్ర, మండల పరిషత్‌లో ఎంపీడీఓ భాస్కర్ జాతీయ జెండాకు వందనం సమర్పించారు. ఏఎస్‌పేట దర్గాలో ఉపపీఠాధిపతి జునైద్‌బాషా ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సయ్యద్ అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. పీడీ సురేష్, ఎన్‌సీసీ మాస్టర్ ఎస్ సుధాకర్‌రావు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు ఆర్డీఓ కరుణకుమారి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీ నరసింహం, డీటీ రాజేష్ జాతీయ పతాకానికి వందనం సమర్పించారు. కరటంపాడు, మహిమలూరు, కనుపూరుపల్లి, బోయలచిరివెళ్ల, తదితర గ్రామాల్లోని సచివాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు వల్లభనేని రాజేంద్ర, రఫీ, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడు: మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ హేమంత్‌కుమార్, మండల పరిషత్ లో ఎంపీడీఓ నాగమణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై విశ్వనాథరెడ్డి, నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కేజీబీవీలో విద్యార్థినుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

సంగం: మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీప్రసన్న, మండల పరిషత్‌లో ఎంపీడీఓ గోపి, ఎంపీపీ పద్మావతి, పోలీసు సర్కిల్‌లో సీఐ రవినాయక్, విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఏఈ విజయకుమార్ జెండాకు వందనం సమర్పించారు.

ఉదయగిరి: ఉదయగిరి, వరికుంటపాడు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాయి. జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకున్నారు.

వింజమూరు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. త్యాగధనుల సేవలను స్మరించుకున్నారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. వింజమూరు బాలికోన్నత పాఠశాలకు చెందిన జంప్‌రోప్ క్రీడాకారిణికి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి చేతుల మీదుగా రూ.10వేలు నగదును అందజేశారు.

కొండాపురం: మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బ్రహ్మయ్య,ఎంపీపీ బొడ్డు అనూరాధ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఖాజావలి, విద్యావనరుల కేంద్రంలో సిబ్బంది, గ్రంథాలయం వద్ద లైబ్రేరియన్ కొండయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు.

కలిగిరి: మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్‌బాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కళాధర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఏపీ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, ఎంపీపీ ఎం శిరీష పాల్గొని గౌరవవందనం సమర్పించారు. కలిగిరి గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, ఉపసర్పంచ్ పాలూరు కొండారెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. నాగసముద్రంలో ఈఓపీఆర్డీ వెలుగోటి మధు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయానికి ఎంపీటీసీ సభ్యుడు రాగయ్య వాటర్ కూలర్ బహూకరించారు.

సీతారామపురం: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాల్లో గణంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఏఓ వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బసిరెడ్డి కృష్ణారెడ్డి, ఎస్‌ఎఫ్‌డీ సంస్థ చైర్మన్ కలివెల ఎలీషాకుమార్, ఈఓపీఆర్డీ భార్గవి, కోఆప్షన్ సభ్యుడు హైదర్‌వలి, ఏఓ చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జలదంకి: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్ పద్మావతి, మండల పరిషత్‌లో ఎంపీపీ జీ వెంకటరమణయ్య, ఎంపీడీఓ శ్రీధర్‌బాబు, పీఆర్ ఏఈ తిరుమలయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్ ,పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐ దేవదానం, ఐకేపీలో ఏపీఎం శ్రీధర్‌రావు, వ్యవసాయ శాఖలో ఏఓ శైలజ, విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ శ్రీధర్, హౌసింగ్ కార్యాలయంలో ఏఈ ప్రసాద్, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ చంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించారు.



ఉదయగిరి మండల పరిషత్ కార్యాలయంలో..



కలిగిరిలో..



అల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో..



ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయంలో..



కొండాపురంలోని గ్రంథాలయంలో..



కావలిలోని ఓవెల్ మినర్వ స్కూల్‌లో..



మర్రిపాడు కేజీబీవీ విద్యార్థినుల ప్రదర్శన



కావలి: ఆర్‌ఎస్సార్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో..



బిట్రగుంట: తహసీల్దార్ కార్యాలయంలో..



అనంతసాగరం మండల పరిషత్ కార్యాలయంలో..



జలదంకి: మండల పరిషత్ కార్యాలయంలో..



బ్రాహ్మణక్రాక సచివాలయంలో..



చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో..



వింజమూరు సొసైటీ కార్యాలయంలో..



వరికుంటపాడు మండల పరిషత్ కార్యాలయంలో..



ఏఎస్‌పేట దర్గాలో..

కావలి డివిజన్ సమగ్రాభివృద్ధికి చర్యలు

కావలి: కావలి డివిజన్ సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని కావలి ఆర్డీఓ శీనానాయక్ తెలిపారు. కావలి ఆర్డీఓ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆర్డీఓ శీనానాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. గణతంత్ర దినోత్సవ సందేశాన్ని అందజేశారు. దామవరం వద్ద విమానాశ్రయ నిర్మాణానికి రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్‌కు ఇప్పటికే 1379.71 ఎకరాల భూమిని అప్పగించామని తెలిపారు. మరో 481.82 ఎకరాలు భూమి అదనంగా కావాలని కోరడంతో అటవీ భూమిని గుర్తించామని చెప్పారు. వాటికి ప్రత్యామ్నాయంగా మరో చోట భూములను అటవీ శాఖకు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బోగోలు మండలం జువ్వలదిన్నె వద్ద 76.89 ఎకరాల భూమిలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. కావలిలోని పెద్ద పవని రోడ్డులో రైల్వేఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ శాఖ త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు ప్రకటించారు. డివిజన్‌లో చుక్కల భూములకు సంబంధించి 4,109 దరఖాస్తులు అందగా, 2,555 అర్జీలపై సమగ్ర నివేదికలను సిద్ధం చేసి జిల్లా కమిటీకి అందజేశామని చెప్పారు. నిషేధిత భూములకు సంబంధించి 448 అర్జీలు రాగా, 250 అర్జీలను పరిష్కరించినట్లు తెలిపారు. కావలి డివిజన్‌లోని 60 జగనన్న కాలనీ లేఅవుట్లలో 359.34 ఎకరాలను మొదటి విడతగా పేదలకు నివేశన స్థలాలుగా పంపిణీ చేసినట్లు వివరించారు. 10,755 పక్కాగృహాలు మంజూరు చేసినట్లు తెలిపారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. కావలి డీఎస్పీ ఎం వెంకటరమణ బహుమతులు ప్రదానం చేశారు.

- పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎం వెంకటరమణ, తహసీల్దార్ కార్యాలయంలో కే తహసీల్దార్ మాధవరెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బీ శివారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో రిపబ్లిక్ వేడుకలు ఘనంగా జరిగాయి. రెడ్‌క్రాస్‌లో ఆర్డీఓ వీకే శీనానాయక్ జెండాను ఎగురువేసి అభయం స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కావలి ఆర్టీసీ గ్యారేజ్‌లో డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు జెండాను ఆవిష్కరించారు.

బిట్రగుంట: బోగోలు మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ గోవిందరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై చినబలరామయ్య జాతీయా జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, రైల్వే కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచారు. దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన సమరయోధులను స్మరించుకున్నారు.

అల్లూరు: రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీరామకృష్ణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీదేవి, ఎంపీపీ శశిరేఖ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాసులరెడ్డి, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ ఫణికుమార్ జాతీయ జెండాకు వందనం సమర్పించారు. డీటీ చెంచయ్య, ఎంఈఓ నాగేశ్వరరావు, ఏఓ వేణుగోపాల్‌రావు, ఆర్ఐ సుధీర్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.



సీతారామపురం మండల పరిషత్ కార్యాలయంలో..



సంగం: తహసీల్దార్ కార్యాలయంలో..



సంగం పోలీసు సర్కిల్ కార్యాలయంలో..



ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో..

ఇస్కపాళెం అభివృద్ధికి కృషి చేయాలి

అల్లూరు: ఇస్కపల్లిపాళెం అభివృద్ధికి నూతన కాపులు కృషి చేయాలని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. ఇస్కపల్లిపాళెంలో గురువారం నిర్వహించిన నూతన కాపుల పట్టాభిషేక మహోత్సవంలో ఎంపీ పాల్గొన్నారు. నూతన కాపులు ఆవుల తోటయ్య, పార్వతయ్య, శ్రీనివాసులను అభినందించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మన్నెమాల సుకుమార్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కొండూరు వాసు, కొండూరు శీనయ్య, ఇతర గ్రామాలకు చెందిన కాపులు పాల్గొన్నారు.



నూతన కాపులతో ఎంపీ బీద మస్తాన్‌రావు

ఉత్తమ సేవలకు పట్టం





నెల్లూరులో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న సెబ్ సీఐ నయనతార, ఆత్మకూరు ఏఎస్‌డబ్ల్యూఓ శ్రీదేవి



సీ రవీంద్రబాబు తహసీల్దార్, వింజమూరు



రమణారెడ్డి, ఎస్ఈ, సోమశిల ప్రాజెక్ట్



కమిషనర్ నుంచి ప్రశంసాపత్రం అందుకున్న వీఏఏ మమత



నెల్లూరులో పురస్కారాలు అందుకున్న ఆత్మకూరు సచివాలయ ఉద్యోగులు

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు



జెడ్పీ సీఈఓ నుంచి ప్రశంసాపత్రం అందుకున్న పీఎస్ అమర్‌నాథ్‌రెడ్డి

ఉదయగిరి: విధి నిర్వహణలో విశిష్ట సేవలందించిన మండలానికి చెందిన పలువురు అధికారులకు జిల్లా అధికారులు ప్రశంసా పత్రాలను అందజేశారు. నెల్లూరు లో జరిగిన గణతంత్ర వేడుకల్లో తహసీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి, టీబీ యూనిట్ ట్రీట్‌మెంట్ ఆర్గనైజర్ భోగ్యం వెంకటేశ్వర్లు, బిట్-3 ఆరోగ్య కార్యకర్త నూర్జహాన్, గండిపాళెం పంచాయతీ కార్యదర్శి గాజులపల్లి అమర్‌నాథ్‌రెడ్డి ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ

వరికుంటపాడు: జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన జడదేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బొడ్డు లక్ష్మమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయభాస్కర్‌రావు చేతుల మీదుగా వక్తృత్వ పోటీల విజేత యాదాల సంగీత, పోస్టర్ ప్రజెంటేషన్‌లో నాల్గో స్థానంలో నిలిచిన మమతకు బిగ్‌బాస్ ఫేం ఆదిరెడ్డి సహకారంతో ఇంగ్లిష్ గ్రామర్ పుస్తకాలు, గడియారాలు అందజేశారు. ఎంఈఓ షావుద్దీన్, ట్రస్ట్ ప్రతినిధి వెంకటేశ్వరరెడ్డి, ఎజూనియర్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

చేజర్ల: జిల్లాస్థాయిలో జంతు సంరక్షణపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభకనబర్చిన ఆదూరుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం సుప్రియ(ప్రథమ), వై మానేష్ (ద్వితీయ), టీ మౌనిక(తృతీయ)కు కలెక్టర్ చక్రధర్‌బాబు అవార్డులు అందజేశారు. విజేతలను హెచ్‌ఎం ఎం శేషగిరిరావు, పశువైద్యాధికారి డాక్టర్ రాజేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

పరామర్శ

సోమశిల: రేవూరులో గురువారం జరిగిన ఉపసర్పంచ్ పాలపాటి నాగార్జునరెడ్డి తల్లి రామమ్మ ఉత్తరక్రియల్లో జెడ్పీటీసీ రాపూరు వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు. పాలపాటి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీపీ పీ సంపూర్ణమ్మ, వైస్‌ఎంపీపీ ఏ సుధాకర్‌రెడ్డి, బీ ఓబులరెడ్డి, ఏ అంకిరెడ్డి, పీ నాగిరెడ్డి, పీ రవికుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేపు ద్విచక్ర వాహనాల వేలం

ఆత్మకూరు: ఆత్మకూరు సెబ్ కార్యాలయంలో వివిధ కేసుల్లో పట్టుబడిన మూడు ద్విచక్ర వాహనాలను శనివారం వేలం వేయనున్నట్లు సెబ్ సీఐ నయనతార గురువారం తెలిపారు. ఆసక్తి కలిగిన వారు హోండాషైన్‌కు రూ.2వేలు, మోటో జీపీకు రూ.1800, టీవీఎస్‌ఎక్స్‌ఎల్‌కు రూ.వేయి ధరావత్తును ముందుగా చెల్లించి పాల్గొనాలని కోరారు.